జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం | 8 | మార్చి | 2025 ◆ పేజీలు : 8

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల సందర్శన

**ఏఆర్ డీసీపీ భాస్కర్ ఐపిఎస్.,**




*పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 7:*

మంచిర్యాల పట్టణంలో ఉన్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షా కేంద్రాలు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లు, ఇతర పరీక్షా కేంద్రాలను సందర్శించిన మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., . ఈ సందర్భంగా బందోబస్తు నిర్వహిస్తున్న అధికారులకు సిబ్బందికి

మిగతా 2 లో...



# ఎల్.ఆర్.ఎస్ ను నిబంధనల ప్రకారం పకడ్బందీగా అమలు

**రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్**

**మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్ ఫీజు, ఓపెన్ స్పేస్ ఫీజు చెల్లిస్తే 25% రాయితీ**

**ఎల్ఆర్ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ**

*పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి 07:*

ఎల్.ఆర్.ఎస్ ను నిబంధనల ప్రకారం పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఎల్ఆర్ఎస్ పై సమీక్షిస్తూ రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్ 2020 క్రమబద్ధీకరణకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. లేఔట్ క్రమబద్ధీకరణ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నవారు పూర్తి ఫీజు తో పాటు ప్రో – రాటా ఓపెన్ స్పేస్ చార్జీలను మార్చి 31 లోపు చెల్లిస్తే 25 శాతం రాయితీ లభిస్తుందని అన్నారు. నిషేధిత జాబితాలో లేని, బఫర్, ఎఫ్.టి.ఎల్, చెరువులు కుంటలు తదితర ప్రాంతాలలో లేని ప్లాట్ల కు ఆటోమేటిక్ గా ఎల్ఆర్ఎస్ కు అనుమతి లభిస్తుందని చెప్పారు. చెరువులు నీటి వనరులు తదితర ప్రాంతాలకు 200 మీటర్ల దూరంలో ఉన్న స్థలాలకు మాత్రం రెవెన్యూ నీటిపారుదల శాఖ అనుమతులు తప్పనిసరిగా చేయాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ అర్హత లేని స్థలాలపై చెల్లించిన ఫీజులు 90% రిఫండ్ అవుతుందని

మిగతా 2 లో...




6 లో..

## 'అమ్మ' నిలయం... 'అవ్వి'

- మాతృత్వం అందించడమే ఆమె లక్ష్యం
- లక్షకు పైగా మహిళలకు వైద్య సేవలు
- ప్రతిష్టాత్మక గ్లోబల్ ఐకాన్ ఎక్సలెన్ అవార్డు అందుకున్న డాక్టర్ హేమ రెడ్డి రఘు చిట్నేని
- సంతాన లేమి లేని సమాజ స్థాపనయే వారి లక్ష్యం
- మాతృత్వం పొందడం గొప్ప వరం : డాక్టర్ హేమ రెడ్డి రఘు చిట్నేని

## లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవాలి

**25 శాతం రాయితీ పొందాలి**

**ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**క్రమబద్ధీకరణకు ఈనెల 31 చివర అవకాశం**

**ఎల్ఆర్ఎస్ పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**కలెక్టర్ సత్యప్రసాద్**




2 లో...

## త్వరలో సఖీ కేంద్రం భవనం ప్రారంభించాలి

**...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పాత ఆసుపత్రి భవనం కూల్చివేతకు పటిష్ట కార్యాచరణ**

**మానసిక దివ్యాంగులకు అందించే సహాయం పై నివేదిక తయారు చేయాలి**

**పెద్దపల్లి పట్టణంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**



2 లో...

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాల సందర్శన



(మొదటి పేజీ తరువాయి...)

పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. పేపర్ ఎస్కార్ట్ ఉన్న సిబ్బంది క్వశ్చన్ పేపర్ తీసుకొని వచ్చేటప్పుడు మరియు ఆన్సర్ పేపర్లు తీసుకొని వెళ్లేటప్పుడు ఎస్కార్ట్ ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. మరియు ఎగ్జామ్ సెంటర్ చుట్టూ పరిసర ప్రాంతాలను కూడా గమనిస్తూ ఉండాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమల్లో ఉందని తెలిపారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం మంచిర్యాల జోన్ పరధిలో ఉన్న కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డీసీపీ వెంట మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, ఉన్నారు.

## త్వరలో సఖీ కేంద్రం భవనం ప్రారంభించాలి



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి-07:**

పెద్దపల్లి పట్టణంలో నిర్మించిన సఖి కేంద్రం భవనాన్ని త్వరలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. పెద్దపల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన సఖి కేంద్రం భవనాన్ని, సమీపంలో ఉన్న బాలుర అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను, బండారికుంట లోని మానసిక దివ్యాంగుల కేంద్రాన్ని, జూనియర్ కళాశాల లోని ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని, ప్రభుత్వ ఆసుపత్రి, మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణంలో సఖీ కేంద్ర భవన నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో ప్రజాప్రతినిధుల సమయం తీసుకుని త్వరలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ అక్కడ విద్యార్థులకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. పెద్దపల్లిలోని బండారి కుంటలో ఉన్న మానసిక దివ్యాంగుల కేంద్రంలో వారికి అవసరమైన వసతులు కల్పించాలని, ప్రభుత్వం తరపు నుంచి అందించే సహాయ కార్యక్రమాలపై నివేదిక అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షలను కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షలు జరుగుతున్న తీరు, పరీక్ష హాల్ లోకి విద్యార్థులను అనుమతించే ముందు ప్రాపర్ గా చెక్ చేస్తున్నారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి లోని ప్రభుత్వ పాత ఆసుపత్రి భవనాన్ని కూల్చివేసేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. పాత ఆసుపత్రిలోని రోగులను నూతనంగా నిర్మించిన 42 పడకల ఆసుపత్రి, మాత శిశు ఆసుపత్రులకు పేషెంట్లను తరలించడం జరిగిందని,పాత ఆసుపత్రి స్థానంలో నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న ఆహారం నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. నిర్దేశిత మార్గదర్శకాలు ప్రకారం ఆహారం, రోగులకు అందజేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి వివరాలు సిస్టంలో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి రవీందర్ రెడ్డి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవాలి

**జగిత్యాల బ్యూరో మార్చి 07 జ్యోతి**



లేవట్లను క్రమబద్ధీకరించుకొని 25 శాతం రాయితీ పొందాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. జిల్లాలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పైన అవగాహన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్. శుక్రవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్,ఎంపీడీవో, ఎంపీఓ,సబ్ రిజిస్టర్ అధికారులు సంబంధిత అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా మండల వారిగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల వివరాలను మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు చేస్తారు మండల వారిగా ఆరా తీశారు. కచ్చితంగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల లబ్ధిదారులు క్రమబద్ధీకరణ పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ★జిల్లాలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల లే అవుట్ క్రమబద్ధీకరణ పైన పలు అంశాలపై పై దిశా నిర్దేశం చేశారు. ఎల్ ఆర్ ఎస్ పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లకు ఎంపీడీవో ,ఎంపీవోలు ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల చేసుకుంటే 25% శాతం తగ్గింపు వర్తిస్తుంది. కావున దీనిని సామాన్య ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అధికారులకు ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ నెల 31 వరకు చివరి రోజు కావున ఎక్కువ మొత్తంలో దరఖాస్తుల చేపట్టాలని అన్నారు. ఎల్ 1 ఎల్ 2 ఎల్ 3 రెవిన్యూ ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. లే అవుట్ క్రమబద్ధీకరణ అనేది ప్రభుత్వం సామాన్య ప్రజలకు భారం తగ్గించాలని అనే ఉద్దేశంతో ఎల్ ఆర్ ఎస్ రాయితీ ఇచ్చింది అన్నారు. మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేక కాల్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం అని ఏమైనా సలవాలు ఇబ్బందులు ఉన్నా కాల్ సెంటర్లోని సంప్రదించాలని ప్రవేట్ బిల్డర్స్ తెలిపారు. ఈ సమావేశంలో , అదనపు కలెక్టర్ బి.ఎస్ లత డిపిఓ మధన్ మోహన్, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎల్.ఆర్.ఎస్ ను నిబంధనల ప్రకారం పకడ్బందీగా అమలు

(మొదటి పేజీ తరువాయి...)

10 శాతం ప్రాసెసింగ్ కోసం తీసుకుంటామని అన్నారు . స్థలాల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించిన వారికి అర్హత ఉంటే స్థల క్రమబద్ధీకరణ చేసి సంబంధిత ప్రొసీడింగ్స్ జారీ చేయాలని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధికరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణీత నమూనాలో జిల్లా ,మండలం ,గ్రామం, సర్వే నెంబర్ విస్తీర్ణం, లేఔట్ లోని మొత్తం ప్లాట్లు క్రయ ,విక్రయ లావాదేవీలు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్లు సంవత్సరం వంటి అనేక వివరాలతో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేకంగా వాట్స్ అప్ గ్రూపులు తయారు చేసి ప్రతి దరఖాస్తుదారులను ఫాలో అప్ చేస్తూ నిర్ణీత గడువు లోగా ఫీజు చెల్లించేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో డిపిఓ వీరబుచ్చయ్య, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, మనోహర్, డి ఎల్ పి ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం నాణ్యమైన మందులు

### ముగిసిన జన్ ఔషధి దివస్ వేడుకలు



**జమ్మికుంట, మార్చి 7,( ప్రజాజ్యోతి ):**

దేశంలో జనరిక్ ఔషధాల వాడకాన్ని ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం మార్చి 7న జన్ ఔషధి దివస్ వేడుకలు నిర్వహిస్తారు..జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల వైద్య సిబ్బంది జనరిక్ ఔషధాల మీద ప్రజలకు అవగాహన కల్పించారు.. 'జన్ ఔషధి దివస్' లో భాగంగా మార్చి 1 నుండి 7వ తేదీ వరకు దేశవ్యాప్తంగా వారం రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహిస్తారని ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి కేంద్రాలు ప్రత్యేక అవుట్ లెట్ ల ద్వారా ప్రజలకు సరసమైన ధరలకు నాణ్యమైన మందులను అందించడం ముఖ్య లక్ష్యం అని అన్నారు. అందరికీ సరసమైన ధరలకు నాణ్యమైన జనరిక్ ఔషధాలను అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో, ప్రధాన మంత్రి భారతీయ జనౌషధి పరియోజన నాణ్యమైన జనరిక్ ఔషధాలను సరసమైన ధరలకు అందుబాటులో ఉంటాయని వాటిని ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు..ఈ అవగాహన కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రాజేష్,ఆరోగ్య ఉప కేంద్రాల వైద్యులు డాక్టర్ మహోన్నత పటేల్,డాక్టర్ సంధ్యారాణి,డాక్టర్ హిమబిందు, డాక్టర్ ఫరహానుద్దీన్, డాక్టర్ కార్తీక్, డాక్టర్ సంధ్య,డాక్టర్ విజయ్ కుమార్,మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్ సూపర్వైజర్స్ అరుణ, రత్నకుమారి,సదానందం,దేవేందర్ రెడ్డి మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది ఆశాలు తదితరులు పాల్గొన్నారు..

## మహిళ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

### మండల విద్యాధికారి హేమలత





**జమ్మికుంట, మార్చి 7 ( ప్రజాజ్యోతి ):**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణంలోని మండల విద్యాధికారి కార్యాలయంలో మహిళ ఉపాధ్యాయులను మండల విద్యాధికారి హేమలత ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా మండల విద్యాధికారి హేమలత మాట్లాడుతూ జమ్మికుంట మండలంలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం ఆనందంగా ఉందని, మహిళల యొక్క అభ్యున్నతి కోసం పాటుపడేలా భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా మహిళలు తయారు కావాలని వారిని సూచించారు..అనంతరం మండల విద్యాధికారి హేమలత ను మహిళ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో మండలంలోని మహిళా ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా ఎస్సీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయాలి

**బోయిని అశోక్**

**(డిహెచ్ పీ ఏస్)దళిత హక్కుల పోరాట సమితి జాతీయ కౌన్సిల్ సభ్యులు**



***కరీంనగర్ బ్యూరో, మార్చి 07, (ప్రజాజ్యోతి)***

కరీంనగర్ జిల్లా(డిహెచ్ పీ ఏస్)కౌన్సిల్ సమావేశం బద్దం ఎల్లారెడ్డి భవన్లో జిల్లా ఉపాధ్యక్షులు కెలేపాక వినోద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జాతీయ కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 10, 11, 12 తేదీలలో వేములవాడలో జరుగు రాష్ట్రస్థాయి సమావేశాలను జయప్రదం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ సంక్షేమం పేరిట గడిచిన ఏడు దశాబ్దాలుగా అనేక పథకాలు ప్రవేశపెట్టి ఎంతో గొప్పగా అమలు చేస్తున్నట్టు చెప్పినప్పటికీ ఈ వర్గాల్లో వెనుకబాడుతనం పేదరికం పోలేదని ఇప్పటికీ సమాజంలో అత్యంత పేదరికం అనుభవించే వారే దళితులు అని అన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని తిరుపతి మాట్లాడుతూ ప్రత్యేక చట్టాలు సదుపాయాలు సబ్ ప్లాన్ తదితర సౌకర్యాలు కల్పించామని చెప్తున్నప్పటికీ దళితుల బతుకులు మౌలికమైన మార్పు రావటం లేదని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీల విద్య సామాజిక వికాసంతో పాటు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు సమాజంలో అత్యంత వెనుకబడిన వర్గాలైన ఎస్సీలకు జనాభా నిష్పత్తి ప్రకారం నిధులు కేటాయించాలని అన్నారు ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయడం మూలంగా దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఉపయోగపడుతున్న అన్నారు ఈ నెల 10వ తేదీ నుండి జరిగే రాష్ట్రస్థాయి శిక్షణ శిబిరాలకు రాష్ట్ర జాతీయ స్థాయిలో మేధావులైనటువంటి దళిత ప్రొఫెసర్స్ వచ్చి రాష్ట్ర శిక్షణ శిబిరాలలో దళితులపై జరుగుతున్న దాడులు సమస్యలపై ప్రసంగిస్తారని వారు తెలిపారు ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని తిరుపతి, ఉపాధ్యక్షులు గంగాధర రఘు, ఆఫీస్ బేరర్ ఖండే ఎల్లయ్య, నాయకులు కొంకటి మొగిలి, చంచల భీమయ్య, రమేష్ ,మొగిలి, పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సిబ్బందికి సన్మానం



***చొప్పదండి, మార్చి 7(ప్రజా జ్యోతి) :***

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని చొప్పదండి సామాజిక ఆరోగ్య కేంద్రంలోడాక్టర్ శ్రీ కీర్తన, హెల్త్ సూపర్వైజర్ శ్రీదేవి, హాస్పిటల్ సిబ్బందిని సన్మానించారు. సావిత్రి బాయి అవార్డు గ్రహీత కొలిమికుంట తాజా మాజీ సర్పంచ్ తాళ్ళపల్లి సుజాత, తాజా మాజీ కౌన్సిలర్ పేరుమండ్ల మానస ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదప్రజల కోసం ప్రభుత్వ ఆస్పత్రి లో ఉచిత వైద్యం అందిస్తుందన్నారు. ఎంఎల్ఏ డాక్టర్ మేడిపల్లి సత్యం ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తూ పేద ప్రజలకు సేవచేయాలని డాక్టర్ లకు, సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు చేస్తున్నారని అన్నారు. డాక్టర్ శ్రీ కీర్తన వచ్చిన నుండి ప్రజల కోసం ప్రభుత్వ హాస్పిటల్ అన్నట్లు వైద్యం చేస్తున్నారన్నారు. మండలలోని ప్రజలు 100 మంది వరకు ఓ పి పెషెంట్లుగా వస్తున్నారని,గర్భవతులు డెలివరి కోసం వచ్చిన దాదాపు 18మందికి నార్మల్ డెలువరీలు చేసినారని అభినందించారు.చొప్పదండి గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది చేస్తున్న కృషిని గుర్తించి అంతర్జాతీయ మహిళా దోత్సవం సందర్భంగా సన్మనించినామని అన్నారు.ఈ కార్యక్రమం ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో జాజిరాటాల సందడి

**ఉత్సాహంగా ఉల్లాసంగా ఆడుతున్న చిన్నారులు**



***చిగురుమామిడి మార్చి 07(ప్రజా జ్యోతి)***

గ్రామాల్లో పిల్లలంతా సంతోషంగా ఆడుకునే జాజిరి ఆటలు మొదలయ్యాయి.హోలీ పండుగకు ముందు పది రోజుల పాటు గ్రామాల్లో జాజిరి ఆట ఆడుకుంటారు.పిల్లలంతా కోలలను లయబద్ధంగా కొట్టుకొంటూ జాజిరి పాటలు పాడుతూ ఉత్సాహం కనబరుస్తున్నారు.సాయంత్రం నుంచి రాత్రి వరకు అన్ని ఇళ్లు తిరుగుతూ వారు ఇచ్చే ధాన్యం,డబ్బులు తీసుకుంటారు. పది రోజుల పాటు ఆడిన తర్వాత అమావాస్య నాడు కోలలను ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసే కామదహనంలో వేసి దహనం చేస్తారు.ఆనంతరం పది రోజుల పాటు జాజిరి ఆడుకోగా వచ్చిన ధాన్యం,బియ్యం,డబ్బులను తమ గ్రూపుల్లో ఉన్న పిల్లలంతా సమానంగా పంచుకుంటారు. బాలికలు కూడా చప్పట్లు కొడుతూ పాటలు పాడుతూ సాయంత్రం వేళ ఆడుతుండటంతో గ్రామాల్లో జాజిరి ఆటల కోలాహలం నెలకొంది.

# కాపర్ వైర్ దొంగతనం కేసులో మూడో నిందితుడు అరెస్ట్

***చొప్పదండి ,మార్చి 7 (ప్రజా జ్యోతి):***

చొప్పదండికి చెందిన బద్దం వెంకట్ రెడ్డి తను నడిపిస్తున్న శ్రీరామ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ షాపు గోదాంలో ఉన్న కాపర్ వైరు దొంగతనం చేసిన కేసులో ఇదివరకే ఇద్దరు దొంగలను అరెస్టు చేసి జైలుకి పంపించిన విషయం విధితమే. కాగా ఇదే కేసులో మూడో నిందితుడు రాంటెకె శివప్రసాద్ ను శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్సై అనూష తెలిపారు. శివ ప్రసాద్ చొప్పదండి పట్టణ నివాసి అని, అతని స్నేహితులు గోగులకొండ మహేష్, కడారి అభిషేక్ లని అన్నారు. ముగ్గురు కలిసి దొంగతనం చేశారని, పోలీసులు ఇదివరకే మహేష్, అభిషేక్ లను రిమాండ్ కి పంపించిన విషయం తెలుసుకున్నాడని వివరించారు. తన దగ్గర దొంగతనం చేసిన కాపర్ వైర్లో 100 కిలోలు అమ్ముకోగా మిగిలిన10 కిలోల కాపర్ వైరు శివప్రసాద్ తన వద్దనే ఉంచుకున్నాడని,పోలీసులకు దొరకకూడదని ఉద్దేశంతో 10 కిలోల కాపర్ వైరు తీసుకొని పారిపోతున్న క్రమంలో శివప్రసాద్ ను తన ఇంటి వద్ద అదుపులోకి తీసుకొన్నామని పేర్కొన్నారు. పంచుల సమక్షంలో అతని వద్ద ఉన్న 10 కిలోల కాపరు వైరు సీజ్ చేస్తూ అతనిని మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచామని తెలిపారు. మ్యాజిస్ట్రేట్ అతనికి 14 రోజుల రిమాండ్ విధించారన్నారు.కాగాఈ కేసు చేదనలో భాగంగా ముగ్గురు నిందితులను పట్టుకొని 60 కిలోల కాపరి వైరు,ఒక సెల్ ఫోన్ సీజ్ చేయడంలో కృషిచేసిన ఎస్సై అనూష , హెడ్ కానిస్టేబుల్ ల్లు రాజేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, కానిస్టేబుల్లు అనిల్, శ్రీధర్, ఖలీఫా, భార్గవ్ లను కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి అభినందించారు.



## వీణాదరిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



***చొప్పదండి మార్చి 7(ప్రజా జ్యోతి):***

మండల కేంద్రంలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా, విద్యార్థులు మహిళా ఉపాధ్యాయినిలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మహిళా ఉపాధ్యాయినిలను శాలువాలతో సన్మానించారు. పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రాజకీయ విజయాలను గుర్తించడానికి, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకుంటారని అన్నారు. నేడు పురుషులతో సమానంగా మహిళలు ఉద్యోగాల్లో, సామాజిక సేవలో వివిధ రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. అంతేకాకుండా మహిళలు అంతరిక్షంలో కూడా తాను సైతం అంటూ పోటీ పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు సైకిల్ల పంపిణీ



***చొప్పదండి, మార్చి 7 ( ప్రజాజ్యోతి):***

చొప్పదండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు శుక్రవారం సైకిళ్లు పంపిణీ చేశారు. మహిళ అభివృద్ధి సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో 18 సైకిల్లను సంస్థ ప్రధాన కార్యదర్శి ఏ. జమున అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేద విద్యార్థినిలకు ఈ సైకిల్ ల వల్ల దూరభారం తగ్గుతుంది అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జై శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఉన్నత చదువులు చదివి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీకళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



***జమ్మికుంట, మార్చి 7, ( ప్రజాజ్యోతి ):***

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్ అధ్యక్షతన మహాళా సాధికారతా విభాగం కన్వీనర్ డాక్టర్ ఎం. శ్యామల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ స్త్రీలు, పురుషులు సమానమేవని స్త్రీలును గౌరవించాలని, సమాజం అభివృద్ధి చెందాలంటే స్త్రీలకు సరైన గౌరవం ఇవ్వాలని, ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు' అని చెప్తూ ప్రతి విద్యార్థిని చదువుకొని కుటుంటాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని అన్నారు. అనంతరం విద్యార్థులు మహిళల గొప్పతనం తెలిపే పాటలు, నాటికలు వేసి అందరిని అలరించారు.. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఓదెలు కుమార్, అకాడమిక్ కేఆర్డినేటర్ డాక్టర్ కె. రాజేంద్రం, స్టాఫ్ సెకుటరీ డాక్టర్ గణేశ్, కె. మాధవి, కిరణ్ కుమార్, రాజు కుమార్, డాక్టర్ ఇ. రవి, డాక్టరు శ్రీనివాస్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రుక్మాపూర్ జెడ్పిహెచ్ఎస్ లో మహిళా దినోత్సవ వేడుకలు



*చొప్పదండి ,మార్చి 7 (ప్రజా జ్యోతి ):*

చొప్పదండి మండలం జెడ్ పి హెచ్ ఎస్ రుక్మాపూర్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసునూరి శ్రీధర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళ ఉపాధ్యాయులను, వంట పని మనుషులను శాలువాతో సన్మానించి మెమొంటోతో సత్కరించారు. అనంతరం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడుతూ లైంగిక వేధింపులు, అత్యాచారాలు, దోపిడీ, దౌర్జన్యాలపై వివరణ ఇస్తూ అవగాహన కల్పించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మొట్టమొదట ప్రపంచంలోని చికాగో న్యూయార్క్ ఓపెన్ రష్యా జర్మనీ ఐరోపా దేశాలలో ప్రారంభమైందని తెలిపారు. తర్వాత భారత దేశంలో ఐక్యరాజ్యసమితిలో ప్రారంభమైందని తెలిపారు. మహిళపై జరుగుతున్న అత్యాచారాల నిరోధకంపై మహిళల రక్షణ పై అనేక చట్టాలు ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలియజేశారు. ఇట్టి రక్షణ చట్టాలను మహిళలు ఉపయోగించుకుని ధైర్యంగా రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ముందుకు ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసునూరి శ్రీధర్, సంగణభట్ల సురేందర్, సముద్రాల అంజయ్య, బండపల్లి మల్లికార్జున్ పాల్గొన్నారు. సన్మాన గ్రహీతలు గట్టు శ్రీవాణి, మాధవరపు శారద, సుంకే ఉమాదేవి, కుంభాల రుషియేంద్రమని, గుండు పుష్పలత ,తిప్పర్తి ఇందిర, గసికంటి యశోద లను, వంట మనుషులు లంక దేవమ్మ లంక దుర్గమ్మ లంక మంజుల లంక అంజలీలను విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించి మెమెంటో తో సత్కరించారు.

## ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా



*జమ్మికుంట, మార్చి 7 ( ప్రజాజ్యోతి ):*

జమ్మికుంట మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.. గత నాలుగు నెలల నుండి వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని కుటుంబాన్ని పోషించలేక అప్పుల పలు అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నెలలు గడుస్తున్న కార్మికులకు వేతనాలు అందడం లేదని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మొండి వైఖరిగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, 60జీవో ప్రకారం 16 వేల వేతనం ఇవ్వాలని, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క గ్రామపంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా జనవరి నెల నుండి నేరుగా కార్మికుడి అ కౌంట్లో డబ్బులు వేస్తామని డిసెంబర్ నెలలో హామీ ఇచ్చినప్పటికీ మూడు నెలలు గడుస్తున్న కార్మికులకు వేతనాలు అందడం లేదని అన్నారు.. కార్మికులకి కనీస భద్రత పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రతి కార్మికుడికి 15 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, కార్మికుడికి కనీస వేతనం 24 000 ఇవ్వాలని, కార్మికుల కు ఏమన్నా ప్రమాదం తో మరణిస్తే ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని కార్మికుల్లో కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఎంపీడీవో కి వినతి పత్రం అందజేశారు.అధ్యక్షుడు రవీందర్ రావు, ప్రధాన కార్యదర్శి లద్దునూరి కుమార్, మేకమల్ల రాము, సంపత్, వాసాల సారయ్య, సంజీవ్, రవి, రాజ కొమురయ్య, రాజు, తిరుపతి, మైపాల్ రెడ్డి, ఉమా,వనిత, అలీమా, స్వప్న,రాజమణి పాల్గొన్నారు.

## శ్రీ విశ్వేశ్వర స్వామి శివాలయం అధ్యక్షుడిగా కాసర్ల మల్లారెడ్డి

*కాలువ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మార్చి 7*

కార్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామంలో గల శ్రీ విశ్వేశ్వర స్వామి శివాలయం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా కాసర్ల మల్లారెడ్డి ఉపాధ్యక్షులుగా బసవత్తుల జ్ఞానేంద్ర చారి కోశాధికారిగా ఉప్పుల రమేష్ లతోపాటు ఆలయ నిర్మాత అకినాపల్లి ప్రభావతి మాజీ జెడ్పిటిసి లంక సత్తయ్య మాజీ సర్పంచి జక్కే రవీందర్ పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం నాణ్యమైన మందులు

### ముగిసిన జన్ ఔషధి దివస్ వేడుకలు



*జమ్మికుంట, మార్చి 7, ( ప్రజాజ్యోతి ):*

దేశంలో జనరిక్ ఔషధాల వాడకాన్ని ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం మార్చి 7న జన్ ఔషధి దివస్ వేడుకలు నిర్వహిస్తారు..జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల వైద్య సిబ్బంది జనరిక్ ఔషధాల మీద ప్రజలకు అవగాహన కల్పించారు.. 'జన్ ఔషధి దివస్' లో భాగం గా మార్చి 1 నుండి 7వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా వారం రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహిస్తారని ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి కేం ద్రాలు ప్రత్యేక అవుట్ లెట్ ల ద్వారా ప్రజలకు సరసమైన ధరలకు నాణ్యమైన మందులను అందించడం ము ఖ్య లక్ష్యం అని అన్నారు. అందరికీ సరసమైన ధరలకు నాణ్యమైన జనరిక్ ఔషధాలను అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో, ప్రధాన మంత్రి భారతీయ జనౌషధి పరియోజన నాణ్యమైన జనరిక్ ఔషధాలను సరసమైన ధరలకు అందుబాటులో ఉంటాయని వాటిని ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు..ఈ అవగాహన కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రాజేష్, ఆరోగ్య ఉప కేంద్రాల వైద్యులు డాక్టర్ మహోన్నత పటేల్,డాక్టర్ సంధ్యారాణి,డాక్టర్ హిమబిందు, డాక్టర్ ఫరహానుద్దీన్, డాక్టర్ కార్తీక్, డాక్టర్ సంధ్య,డాక్టర్ విజయ్ కుమార్,మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్ సూపర్వైజర్స్ అరుణ, రత్నకుమారి,సదానందం,దేవేందర్ రెడ్డి మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

### మండల విద్యాధికారి హేమలత



*జమ్మికుంట, మార్చి 7 ( ప్రజాజ్యోతి ):*

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణంలోని మండల విద్యాధికారి కార్యాలయంలో మహిళ ఉపాధ్యాయులను మండ ల విద్యాధికారి హేమలత ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.. మండల విద్యాధికారి హేమలత మాట్లాడుతూ జమ్మికుంట మండలంలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం ఆనందంగా ఉందని, మహిళల యొక్క అభ్యున్నతి కోసం పా టుపడేలా భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా మహిళలు తయారు కావాలని వారిని సూచించారు..అనంతరం మండల విద్యాధికారి హేమలత ను మహిళ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో మండలంలోని మహిళా ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## ముగిసిన పిఎం విశ్వకర్మ యోజన శిక్షణ తరగతులు



*జమ్మికుంట మార్చి 7 (ప్రజాజ్యోతి ):*

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిసాయి. జమ్మికుంట పట్టణంలో సిరి టెక్నాలజీస్ వారి ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పైన నిర్వహిస్తున్న శిక్షణ తరగతులలో అన్ని కులాల వారికి 18 రకాల చేతి వృత్తుల శిక్షణ తరగతులు గత మార్చి 2024 నుండి ఇప్పటివరకు రెండు వేల మందికి పైగా శిక్షణా తరగతులు ఇచ్చి వారికి కేంద్ర ప్రభుత్వము ఇచ్చే ప్రోత్సాహకాలను అందించారు. ఈ సందర్భంగా మేనేజర్ బోనగిరి శ్రీధర్, రాచపల్లి ప్రణీత ఆధ్వర్యంలో లబ్ధిదారులకు శిక్షణ ఇచ్చారు. ట్రైనర్ వీరితో పాటు 39 మంది ట్రైనర్లు గా వ్యవహరిస్తున్నారు. ఇకపై ఉత్సాహవంతులైన ఔత్సాహకులు పీఎం విశ్వకర్మ యోజన కార్యక్రమానికి దరఖాస్తు చేసుకోవచ్చని ఒక ప్రకటనలో వారు తెలిపారు. శిక్షణ పొందిన వారికి త్వరలోనే కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తుందని సొంత కాళ్లపై వ్యాపారం చేసుకోవాలని అనుకునే చేతివృత్తుల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే వారికి కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది అని వారు తెలిపారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు మరోసారి సిద్ధమైన జెఎస్ఆర్ అన్న చలివేంద్రాలు..

★ నియోజకవర్గ వ్యాప్తంగా 20చలివేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు..

★ జెఎస్ఆర్ అన్న చలివేంద్రాల కోసం ప్రజల ఎదురుచూపులు..

★ గత మూడు సంవత్సరాలుగా ప్రజల దాహార్తిని తీరుస్తూ తనదైన ముద్ర వేసుకున్న జెఎస్ఆర్..

*చిగురుమామిడి మార్చి 07(ప్రజా జ్యోతి )*

వేసవికాలం వచ్చిందంటే చాలు నీటి చుక్క కోసం అల్లాడిపోతాం కాలు బయట పెడితే... కాసిన్ని నీళ్లు ఎక్కడ దొరుకుతాయాని ఆశగా చూసేవాళ్ళం... కానీ ప్రస్తుతం జెఎస్ఆర్ అన్న చలివేంద్రాల ప్రారంభోత్సవం కోసం బాటసారులు,ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఏడు మండలాల్లో గత మూడు సంవత్సరాలుగా మండుటెండల్లో ప్రజల దాహార్తిని తీరుస్తూ సేవే పరమావధిగా చలివెంద్రాలను ఏర్పాటు చేస్తున్న జెఎస్ఆర్ అన్న (జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి) చలివేంద్రాల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు.ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని ప్రజలు వేడుకుంటున్నారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాలకు కూడలిగా ఉన్న చౌరస్తాల్లో 20చలివేంద్రాలను ప్రారంభించి కూలింగ్ మినరల్ వాటర్ ను అందించేందుకు జెఎస్ఆర్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.గతంలో కంటె మరికొన్ని గ్రామాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చేందుకు సిద్ధమవుతున్నారు.హుస్నాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల పరిధిలో మరియు ప్రధాన కూడళ్ళలో చలివేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.మరో వారం రోజుల్లో చలివేంద్రాలను ప్రారంభించి మినరల్




కూల్ వాటర్ ను అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది.ప్రజాప్రతినిధిగా ఎలాంటి పదవులు లేకున్నా ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకొచ్చి నిస్వార్ధంగా సేవ చేస్తున్న జన్నపురెడ్డి సురేందర్ రెడ్డికి హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలం రుణపడి ఉన్నామని అంటున్నారు.

# మార్చి 10 నుంచి 14 వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహణ

..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

గ్రామంలోని ప్రతి వార్డులో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలి

తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా ట్రాక్టర్ల ద్వారా సేకరించాలి

మురికి కాల్వలను శుభ్రం చేసి నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చర్యలు

పన్నులు 100 శాతం వసూలు ప్రత్యేక కార్యాచరణ

త్రాగునీరు పైప్ లైన్ లీకేజీ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలి

ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ పై అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి07: పెద్దపల్లి జిల్లాలోని అన్ని గ్రామాలలో మార్చి 10 నుంచి 14 వరకు ఐదు రోజులపాటు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం పంచాయతీ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, పచ్చదనం పెంపొందించేందుకు మార్చి 10 నుంచి 14 వరకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. గ్రామంలోని ప్రతి వార్డులో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని, ప్రతి ఇంటి నుంచి తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా పంచాయతీ ట్రాక్టర్ ద్వారా సేకరించి డంపింగ్ యార్డ్ తరలించాలని అన్నారు. గ్రా మంలోని కాలేజ్ స్థలాల్లో ప్లాస్టిక్ చెత్త ఉండకుండా శుభ్రం చేయాలని అన్నారు. గ్రామాలలో పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, కాలేజ్ స్థలాల్లో పిచ్చి మొక్కల తొలగింపుకు అయ్యే ఖర్చు సదరు స్థలం యజమాని నుంచి వసూలు చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామంలోని మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ నీటి ప్రవాహానికి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం డంపింగ్ యార్డ్ స్మశాన వాటిక నర్సరీ క్రీడా ప్రాంగణాలను శుభ్రంగా ఉండేటట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటి పన్ను ,ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు మార్చి 15 లోపు 100% వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామంలోని అన్ని వార్డులలో ఫాగ్గింగ్ చేయించాలని, మాంసాహారం విక్రయించే దుకాణాలలో తాజా వస్తువులు మాత్రమే అమ్మేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలో త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూడాలని పైప్ లైన్ లీకేజీ లను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, నీటి ట్యాంకులను రెగ్యులర్గా క్లోరినేషన్ చేయాలని సానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ను అందరూ ఎంపీఓలు, ఎంపీడీవోలు, డి ఎల్ పి ఓ లు,డిపిఓ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ ను సద్వినియోగం చేసుకోండి




చొప్పదండి, మార్చి 7(ప్రజా జ్యోతి): ఎల్ ఆర్ ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలని, 25 శాతం రాయితీ పొంద దానికి చివరి తేదీ ఈ నెల 31 అని మున్సిపల్ కమిషనర్ నాగరాజు తెలిపారు. 2020లో వెయ్యి రూపాయలు చెల్లించి ఎల్ ఆర్ ఎస్ కొరకు రిజిస్టర్ చేసుకున్న ప్లాట్లు యజమానులకు అనుమతి లేని లే అవుట్ లలోని ఖాళీ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవాలని తెలిపారు. రెగ్యులర్ చేసుకోవడానికి ఈనెల 31 చివరి తేదీ అని, అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అనుమతి లేని లేఅవుట్లలో 10 శాతం ప్లాట్లు రిజిస్టర్ అయ్యి, కాని మిగతా వాటిని కూడా ఎల్ ఆర్ ఎస్ చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ ను సద్వినియోగం చేసుకోండి



జమ్మికుంట, మార్చి 7(ప్రజా జ్యోతి): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అనాధ రైజ్డ్ లేఔట్లను క్రమబద్ధీకరించే ఎల్ఆర్ఎస్ ని 25 శాతం రాయితీ పొందడానికి చివరి తేదీ ఈ నెల 31 దరఖా స్తు చేసుకొని సద్వినియోగ పరుచుకోవాలని మున్సిపల్ కమిషనర్ అ యాజ్ ఒక ప్రకటనలో తెలిపినారు.. కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ యజమానులకు అనుమతి లేని లే అవుట్ లలోని ఖాళీ ప్లాట్ల ను రెగ్యులరైజ్ చేసుకోవాలని, రెగ్యులర్ చేసుకోవడానికి ఈనెల 31 చివరి తేదీ అని, అవకాశాన్ని వినియోగించుకోవాలని, దీనికోసం మున్సిపాలిటీ కా ర్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని సందేహాలు ఉన్నవారు సెల్ నెంబర్ 8712036360, 8978778074 లను సంప్రదించాలని తెలిపారు.

## మార్చి 12న జాబ్ మేళా నిర్వాహన

జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి -07: జిల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్ లోని పే టీఎం సర్వీస్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 12న బుధవారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్లో రూమ్ నెంబర్ 225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేటిఎం సర్వీస్ సంస్థలో 30 ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఈ పోస్ట్ కు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18 నుంచి 40 లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు మార్చి 12న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 7013188805, 8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## సుందరగిరిలో హైనా దాడిలో లేగదూడ మృతి

★ ప్రభుత్వం ఆదుకోవాలన్న బాధిత రైతు మల్లేష్ యాదవ్



చిగురుమామిడి మార్చి 07(ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన జీల మల్లేష్ యాదవ్ అనే రైతుకు చెందిన లేగ దూడపై హైనా దాడి చేయగా మృతి చెందినట్లు బాధిత రైతు మల్లేష్ యాదవ్ కుటుంబ సభ్యులు రోదిస్తూ తెలిపారు.రోజువారి లాగే తన వ్యవసాయ పొలం వద్ద లేగదుడను కట్టివేసి ఇంటికి వెళ్లి తిరిగి శుక్రవారం తెల్లవారుజామున బావి వద్దకు వెళ్లేసరికి లేగ దూడపై హైనా దాడి చేసి హతమార్చిందన్నారు.బాధిత రైతు మల్లేష్ వెంటనే ఫారెస్ట్ అధికారులతో పాటు,పశువైద్యాధికారి సమాచారం అందజేసినట్లు చెప్పారు.18నెలల లేగ దూడ దాదాపు 15వేల రూపాయల విలువ ఉంటుందని చెప్పారు.బాధిత రైతు రాజును ప్రభుత్వం తప్పకుండా ఆదుకోవాలని తోటి రైతులు కోరుతున్నారు.రైతులు తమ పశువులను కంచె ఏర్పాటు చేసుకొని అందులో ఉంచాలని,పశువుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఫారెస్ట్ అధికారి శేఖర్ రైతులకు సూచిస్తున్నారు.ఈ ప్రాంతంలో హైనా దాడులు ఎక్కువ సంఖ్యలో జరుగుతున్నాయని రైతులు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు.

## ఫార్మసిస్టులకు శిక్షణ కార్యక్రమం



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 7: జిల్లా అధికారుల కార్యాలయాల సముదాయములోని మినీ సమావేశ మందిరం నందు అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలలో పనిచేయుచున్న ఫార్మసిస్టులకు శిక్షణ కార్యక్రమంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డా. జి. అన్నాప్రసన్న కుమారి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనిషి శరీరంలోని రక్తంలో హిమోగ్లోబిన్ శాతం ఉండవలసిన దానికంటే తక్కువగా ఉండడాన్ని అనీమియా అంటారని తెలిపారు. ఈ హిమోగ్లోబిన్ శరీరంలోని మెదడుకు ఇతర భాగాలకు ఆక్సిజన్ సరఫరా చేస్తుంది అన్నారు. అందుకే రక్తం లోని హిమోగ్లోబిన్ ప్రాణదాత అని, స్త్రీలలో సగటున 13% హిమోగ్లోబిన్ ఉండాలి అని అన్నారు.జిల్లాలో, ఆరోగ్య కేంద్రాల పరిధిలో రక్తహీనత గల వారిని ఎలా అంచనా వేయాలని, వారికి ఎన్ని ఐరన్ ఫోలిక్ సిరపులు, ఎన్ని మాత్రలు అవసరం అనేది అంచనా వేయడం, ఇండెంటును నమోదు చేయడం, స్టాక్, రికార్డుల నిర్వహణ పై శిక్షణ ఇచ్చారు. స్టాక్ తక్కువ కాకుండా, ఎక్కువ కాకుండా, మందుల గడువులోపు ఎలా వినియోగించు కోవాలన్నారు వాటిని నాణ్యత కోల్పోకుండా ఎలా భద్ర పరుచాలో మరియు అనీమియా ముక్త్ భారత్ కార్య క్రమంలో ఫార్మసిస్ట్ ల పాత్ర పై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్.వాణిశ్రీ, ప్రోగ్రాం అధికారి మరియు సి.హెచ్.ఓ దయామని, ఫార్మసిస్ట్ , శ్రీనివాస్ శిక్షకులుగా పాల్గొన్నారు.

# నల్లా నీరు కలుషితం పై ఫిర్యాదు

చొప్పదండి, మార్చి 7(ప్రజా జ్యోతి) : చొప్పదండి పట్టణంలోని గణేష్ నగర్ కాలనీలో నల్లా నీరు కలుషితమైందని బి ఆర్ఎస్ నాయకుడు కొక్కుల రామ్మోహన్ కమిషనర్ నాగరాజు కు శుక్రవారంవినతి పత్రం సమర్పించారు. నల్లాల్లో వారం రోజుల నుండి రంగు మారిన నీరు సరఫరా జరుగుతున్నదని తెలిపారు. కాలనీవాసులు అందరూ నల్లా నీరు తాగుతారని, ఈ కలుషిత నీటితో అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికైనా పరిశుభ్రమైన నీరు అందించాలని విజ్ఞప్తి చేశారు







- మాతృత్వం అందించడమే ఆమె లక్ష్యం
- లక్షకు పైగా మహిళలకు వైద్య సేవలు
- ప్రతిష్టాత్మక గ్లోబల్ ఐకాన్ ఎక్సలెన్ అవార్డు అందుకున్న డాక్టర్ హేమ రెడ్డి రఘు చిట్నేని
- సంతాన లేమి లేని సమాజ స్థాపనయే వారి లక్ష్యం
- మాతృత్వం పొందడం గొప్ప వరం : డాక్టర్ హేమ రెడ్డి రఘు చిట్నేని



# 'అమ్మ' నిలయం... "అవ్ని"

**మెట్ పల్లి ప్రతినిధి,మార్చి 7, ప్రజా జ్యోతి:**

ఈ ఆధునిక యుగంలో పిల్లలు కనడం అనేది కత్తి మీద సాము లాంటిది. కాలానికి అనుగుణంగా మారిన పరిస్థితుల వల్లనో, ఆహారపు అలవాట్ల వల్లనో లేదా ఇతర ఏదైనా కారణం చేతనో ఈ రోజుల్లో సంతానం పొందడం అనేది మన అదృష్టం పైనే ఆధారపడి ఉంది. అయితే వీటన్నింటిని పటాపంచలు చేస్తూ ఎన్నో రోజులుగా సంతానం లేని దంపతులకు తమ ప్రత్యేక వైద్యం ద్వారా సంతాన సాఫల్యాన్ని అందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు చిట్నేని హేమ రెడ్డి రఘులు. సుమారుగత ఆర్థిక సంవత్సరాలుగా వైద్యరంగంలో అందులోనూ మహిళలకు ప్రత్యేక వైద్య చికిత్సను అందిస్తూ అరుదైన గుర్తింపును అందం చేసుకున్నారు.

## 2000 సంవత్సరంలో వైద్య వృత్తి పూర్తి చేసి...

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు చిట్నేని హేమ రఘులది ప్రేమ వివాహం. చిట్నేని హేమ రెడ్డి 2000 సంవత్సరంలో గైనకాలాజీ విభాగంలో ఎండీ స్థాయి వైద్య విద్యను పూర్తి చేశారు. 2001లో జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో వైద్యులు చిట్నేని హేమ రెడ్డి రఘు తొలిసారిగా వైద్యరంగంలో అడుగుపెట్టారు. ఆ సమయంలో మెట్ పల్లి పట్టణ కేంద్రంలో నిత్య సాయి ఆసుపత్రిని ఏర్పాటు చేసి వైద్య సేవలను ప్రారంభించారు. అక్కడి నుండి నేటి వరకు స్త్రీల వైద్య విభాగంలో విశేష సేవలను అందించి ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్నారు. మెట్ పల్లి పట్టణంలో నిత్యసాయి ఆసుపత్రి ఏర్పాటు తర్వాత అక్కడి నుండి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడానికి హైదరాబాద్ కు షిఫ్ట్ అయ్యారు. 2019లో హైదరాబాదులోని కొంపల్లిలో 'అవ్ని' ఉమెన్స్ హాస్పిటల్ ను లాంఛనంగా ప్రారంభించారు. అక్కడి నుండి ఇప్పటి వరకు సంతానలేమీ కారణంగా బాధపడుతున్న ఎంతోమంది దంపతులకు సంతాన సాఫల్యాన్ని అందిస్తూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు. కొంపల్లిలోనే కాకుండా 2022లో కూకట్ పల్లిలో, సుచిత్ర సర్కిల్, ఎల్బీనగర్ ప్రాంతాల్లో మరో మూడు బ్రాంచ్ లను ఏర్పాటు చేసి వైద్య సేవలను మరింత విస్తృతం చేశారు. తమ వద్దకు సంతానం కోసం వచ్చే ప్రతి జంటపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ 99 శాతం సక్సెస్ రేటుతో వైద్య సేవలను అందిస్తూ తెలంగాణ రాష్ట్రంలోనే గుర్తింపు పొందిన మహిళా ఆసుపత్రుల్లో ఒకటిగా పేరు సాధించింది.




## సామాజిక సేవల్లోనూ ముందంజ...

జగిత్యాల జిల్లా మెట్ పల్లికి చెందిన డాక్టర్ హేమ రెడ్డి రఘు చిట్నేని వైద్య రంగంలోనే కాకుండా సామాజిక సేవల సైతం తమదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. 2004 నుంచి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ను ప్రారంభించి నిరుపేద ప్రజలకు అన్ని రకాల సేవలను అందించారు. కష్టంలో ఉన్న ఎవరినైనా సరే వారిని గుర్తించి ట్రస్టు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూనే ఉన్నారు. అంతేకాకుండా నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విస్తృతంగా ఉచిత వైద్య శిబిరాలను సైతం ఏర్పాటు చేసి వైద్య సేవలను అందించడంతో పాటు మందులను సైతం ఉచితంగా అందించి తమ దయా గుణాన్ని చాటుకుంటున్నారు. వేలమందికి ఉచిత వైద్య సేవలనందించి వారి దృష్టిలో దైవంగా పేరు సంపాదించారు. సుమారు 1000 మందికి పైగా నిరుపేదలకు ఉచితంగా ఆపరేషన్లు సైతం చేసి మందులను పంపిణీ చేయడం విశేషం.

## ప్రతిష్టాత్మక గ్లోబల్ ఐకాన్ ఎక్సలెన్ అవార్డు అందుకున్న డాక్టర్ హేమ రఘు చిట్నేని...

వైద్య రంగంలో డాక్టర్ హేమ రఘు చిట్నేని అందిస్తున్న సేవలను గుర్తించిన నిర్వాహకులు ప్రతిష్టాత్మక గ్లోబల్ ఐకాన్ ఎక్సలెన్ అవార్డు 2024ను సైతం అందించారు. గత సంవత్సరం దేశ రధాని ఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రతిష్టాత్మక గ్లోబల్ ఐకాన్ ఎక్సలెన్ అవార్డును ప్రముఖ సినీనటి శిల్పా శెట్టి చేతుల మీదుగా డాక్టర్ హేమ రఘు చిట్నేని ఈ అవార్డును అందుకోవడం విశేషం. భవిష్యత్తులో మరిన్ని ప్రతిష్టాత్మకమైన అవార్డులను అందుకోనున్నారు.

## మాతృత్వం పొందడం గొప్ప వరం : డాక్టర్ హేమ రెడ్డి రఘు చిట్నేని..

పెళ్లయిన ప్రతి జంట కల సంతానాన్ని పొందడం. అందులోనూ మహిళకు మాతృత్వం పొందడం అనేది చాలా గొప్ప వరం. ప్రస్తుతం ఈ ఆధునిక యుగంలో ఆహారపు అలవాట్ల కారణంగా లేదా కుటుంబపరమైన జన్యు సంబంధిత కారణంగా కొంతమంది జంటలకు పిల్లలు కనడం గగనంగా మారింది. వారు ఎన్ని విధాలుగా ప్రయత్నించినప్పటికీ సంతానం పొందలేకపోతున్నారు. అయితే అలాంటివారికి మా ఆస్పత్రిలో ప్రత్యేకమైన విధానం ద్వారా చికిత్సను అందిస్తూ వారికి సంతాన సాఫల్యాన్ని కలిగిస్తున్నాము. ఇప్పటికీ ఎన్నో వేల మందికి మా ఆస్పత్రిలో సంతాన సాఫల్యాన్ని అందించడం జరిగింది. భవిష్యత్తులోనూ ఈ వైద్య సేవలను ఇదేవిధంగా కొనసాగిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి నిరంతరం కృషి చేస్తాము.

# షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉంది...

**షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది...**

**180 కోట్ల బ్యాంకు బకాయిలు కూడా చెల్లించడం జరిగింది...**

**ఇచ్చిన మాట ప్రకారం ఎంపీ అరవింద్ తన సొంత నిధులతో ఫ్యాక్టరీని తెరిపించాలి...**

**దయ్యాలు వేదాలు వల్లించినట్లు బిజెపి షుగర్ ఫ్యాక్టరీ కోసం ధర్నాలు చేయడమేంటి...**

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్**



*కోరుట్ల మార్చి 07 ప్రజాజ్యోతి ప్రతినిధి*

కోరుట్ల నియోజకవర్గంలో గల ఏకైక రైతు ఆధారిత పరిశ్రమ అయినటువంటి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అన్నారు గురువారం కోరుట్ల పట్టణంలో భారతీయ జనతా పార్టీ నేతలు ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ తెరిపించాలని ధర్నా చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి కమిటీ షుగర్ ఫ్యాక్టరీని సందర్శించిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు కాంగ్రెస్ పార్టీ షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం ఇప్పటివరకు 180 కోట్ల బ్యాంకు బకాయిలను కూడా చెల్లించడం జరిగిందని త్వరలోనే షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణను కమిటీ ఆధ్వర్యంలో చేపట్టబోతున్నామని బిజెపి నేతలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ధర్నాలు చేయడం ఏంటని ప్రశ్నించారు గతంలో పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ తన సొంత నిధులతో ఫ్యాక్టరీని తెరిపిస్తానని మాట ఇచ్చి ఇప్పటి వరకు కూడా తెరిపించక పోగా కనీసం కేంద్ర ప్రభుత్వం ద్వారా రూపాయి నిధులు కూడా తీసుకు రాలేదని రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీ కోసం చేసిన అప్పు బకాయిలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చెల్లించడం జరిగిందన్న విషయాన్ని గుర్తు చేశారు కాబట్టి ఇప్పటికైనా భారతీయ జనతా పార్టీ నాయకులు షుగర్ ఫ్యాక్టరీ పై నిజమైన ప్రేమ ఉంటే పార్లమెంటు సభ్యులు ధర్మపురి ఇచ్చిన మాట ప్రకారం తన సొంత నిధులతో ఫ్యాక్టరీని తెరిపించి ప్రజలకు మేలు జరిపించాలని కోరారు అంతేకానీ లేనిపోని అపోహాలను ప్రజల్లో రైతుల్లో సృష్టించి సమస్యను పక్కదోవ పట్టించకూడదని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ హితవు పలికారు.

## గ్యాస్ సిలిండర్ పేలి మంటలు, తప్పిన ప్రమాదం

**– మంటలార్పిన ఫైర్ సిబ్బంది**



*జగిత్యాల టౌన్, మార్చి 7, (ప్రజాజ్యోతి)*

టి. ఆర్. నగర్ లోని మదర్ సా – అరబిక్ పాఠశాల ముందు గల ఓ ఇంట్లో వంట చేస్తుండగా సిలిండర్ కు మంటలు అంటుకుని అగ్ని ప్రమాదం జరిగింది.. సమాచారం అనుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన చేరుకుని మంటలను ఆర్పివేశారు, ప్రమాదం తప్పటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.ఇంట్లో వస్తువులు కాలిపోయినవి 20 వేల ఆస్తి నష్టం జరిగింది.ఇందులో పాల్గొన్న అగ్నిమాపక సిబ్బంది ఎస్ ఎఫ్ ఏ కృష్ణకాంత్, ఎల్ ఎఫ్ జి మధు, ఆపరేటర్లు వెంకటేశ్వర్లు, సుధాకర్, ఫైర్ మాన్లు ఎం వేణు, ఎం రాజేందర్, జె వేణుగోపాల్.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన మెట్ పల్లి డిఎస్పీ శ్రీ రాములు



*కోరుట్ల, మార్చి 07 ప్రజాజ్యోతి ప్రతినిధి*

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా శుక్రవారం రోజున ప్రభుత్వం జూనియర్ కళాశాల నందు గల పరీక్ష కేంద్రాన్ని మెట్పల్లి డిఎస్పీ శ్రీ రాములు సందర్శించారు.అక్కడ విధులలో వున్న అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కోరుట్ల సిఐ సురేష్ బాబు, ఎస్సై శ్రీకాంత్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డా. బి .ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని అవమాన పరిచిన వారిని శిక్షించాలి



*జగిత్యాల రూరల్, మార్చి 7, (ప్రజాజ్యోతి)*

జగిత్యాల జిల్లా లోని సారంగాపూర్ మం. నాగునూర్ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి అవమానించారని, ఇది దేశన్ని, యావత్ సమాజన్ని అవమానించడమే వెంటనే పోలీస్లు స్పందించి నిందితులను గుర్తించి అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మనిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు దూమాల రాజ్ కుమార్ డిమాండ్ చేశారు.

## జెడ్పీ సీఈవో గౌతమ్ రెడ్డి ని కలసిన పంచాయతీరాజ్ ఉద్యోగులు



*జగిత్యాల,మార్చి 7, (ప్రజాజ్యోతి)*

పంచాయితీ రాజ్ శాఖలో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్, టైపిస్టు ల సీనియార్టీ జాబితాలో కొత్తగా వచ్చిన వీఆర్వో, వీఆర్ఏ లను చేర్చుట వలన గతంలో సీనియర్ గా వున్న ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని, సీనియారిటీ ఉద్యోగుల జాబితా సవరణ చేసి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని జెడ్పీ సీఈఓ గౌతం రెడ్డి కి వినతి పత్రం అందజేసిన పంచాయితీ రాజ్ ఉద్యోగులు.

## డిజిటల్ క్రాప్ సర్వే పరిశీలన



*కొడిమ్యాల,మార్చి 07,(ప్రజాజ్యోతి):*

మండలం నమిలికొండ గ్రామంలో డిజిటల్ క్రాప్ సర్వేను జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ పరిశీలించడం జరిగింది.పూడూర్ లో వరి పొలాలు పరిశీలించి పలు సూచనలు చేయడం జరిగింది.అనంతరం పూడూర్ సొసైటీ లో యూరియా అమ్మకం, నిల్వను పరిశీలించారు.ఆయన వెంట ఏవో జ్యోతి,ఏఈవో రాజేష్,సొసైటీ సీఈఓ రాజేందర్ తదితరులున్నారు.

## గాయపడిన వ్యక్తికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



*కొడిమ్యాల,మార్చి 07,(ప్రజాజ్యోతి):*

బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ యువకునికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆర్థిక సహాయం అందించారు.కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన చొక్కాల సాయి కుమార్ అనే వ్యక్తి ఇటీవలే బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కరీంనగర్లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వైద్య చికిత్స నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపగా ఏయంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు.

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు ఏర్పాటు చేయాలి

**భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్**



*ధర్మపురి, మార్చి 7,(ప్రజాజ్యోతి)*

జగిత్యాల జిల్లాలోని ధర్మపురి లో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఈనెల 10వ తేదీ నుండి 22వ తేదీ వరకు జరుగు బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఆలయ పరిసరాల్లో, కోనేరు ,క్యూలైన్లలో, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.భక్తుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయాలని సూచించారు.

## పాలేపు రవికిరణ్ ను పరామర్శించిన ప్రజాసంఘాల జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్



**కోరుట్ల, మర్చి 07 ప్రజాజ్యోతి ప్రతినిధి**

ఈ మధ్యనే ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో కాలుకు గాయమై ఇంట్లో విశ్రాంతి పొందుతున్న నాగపూర్ కు చెందిన మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల ఉపాద్యక్షులు పాలేపు రవి కిరణ్ ను తెలంగాణ ప్రజాసంఘాల జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ పరామర్శించారు.శుక్రవారం కమ్మరిపల్లి మండలం నాగపూర్ గ్రామంలో రవికిరణ్ నివాసం కు వచ్చిన పేట భాస్కర్ ఆయనను పరామర్శించారు.ప్రజాగొంతుకగా నిరంతరం ఉద్యమించే నాయకుడికి ఇలా జరగడం బాధాకరమని ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకొని తొందరగా కోలుకోవాలని అకాంక్షించారు. తన వెంట జేపీసీ రాష్ట్ర కార్యదర్శి వేములవాడ బ్రహ్మం, జగిత్యాల జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి,కమ్మరిపల్లి మార్కెట్ డైరెక్టర్ రెని విజయ్, నడుకుడు శేఖర్ తదితరులు ఉన్నారు.

## మిలియన్ మార్చ్ యాదిలో టియు జెఏసి ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ



**జగిత్యాల్ టౌన్,మార్చి 7,(ప్రజాజ్యోతి)**

జగిత్యాల జిల్లా కేంద్రంలో మిలియన్ మార్చి యాదిలో కరపత్రం టియు జేఏసీ గాజల శ్రీనివాస్ గౌడ్ అద్వర్యంలో అవిష్కరణ చేశారు. ఈ సందర్భంలో గాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సీమాంధ్ర దోపిడి పాలన పై తిరుబాటు జెండా ఎత్తి తెలంగాణ ఉత్తమ చరిత్రలో పోలీసులు బూట్లు చప్పులలో తుపాకి తూటాలలో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని గర్జించి రాష్టాన్ని సాదించిన మిలియన్ మార్చి 10 ని యాది, రోజున గుర్తు చేస్తూ టియు జెఎసి అద్వర్యంలో హైదరాబాదులో ఈ నెల 10 న టాంక్ బండ్ నుండి అమర వీరుల స్తూపం వరకు భారీ ర్యాలిని జయప్రదం చేద్దామని అయన అన్నారు. తెలంగాణ ఉద్యమ కారుల జాయింట్ ఆక్షన్ జేఏసీ కమీటి రాష్ట అధ్యక్షుడు సుల్తాన్ యాదగిరి అదేశాల మేరక జగిత్యాల జిల్లా ఉద్యమకారులకు మరియు ఉద్యమ సంఘులకు అన్నీ కుల సంఘలకు మరియు తెలంగాణ ప్రజల అందరికి మిలియన్ మార్చ లో 10వ మార్చి తేదినా పాల్గోవాలని. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమంలో ఈదుల లక్ష్మణ్ కుమార్, గాజుల శ్రీనివాస్ లక్కం కరుణ, అన్నపూర్ణ, బడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డెలివరీ కేసులు పెంచాలి






### రోగులకు మెరుగైన చికిత్సలు అందజేయాలి

### జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**జగిత్యాల బ్యూరో మార్చి 7 ప్రజాజ్యోతి**

ప్రతి ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీ కేసులు సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు జన ఔషది దినోత్సవం జిల్లా వైద్య అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్. శుక్రవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని వైద్య అధికారులు ,ఆశా వర్కర్లు ,ఏఎన్ఎం తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా మండల వారిగా సబ్ సెంటర్ పిహెచ్ సెంటర్ల ప్రస్తవల సంఖ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరీ లో 100 శాతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో గర్భిణీ స్త్రీలకు ఫస్ట్ ,సెకండ్ ఎ న్ సి సబ్ సెంటర్ లోనే అందించాలని డెలివరీ కి సిద్ధంగా ఉన్న వారిని గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రికి డెలివరీ కి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులు అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయనే క్షేత్రస్థాయిలో ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని వైద్య అధికారులకు తెలిపారు. నాన్ కమ్యూనికేబుల్ డిసీసెస్ ఎన్ సి డి ఉన్న వారిని మార్చి నెల ఆఖరి వరకు పూర్తిగా గుర్తించి వైద్యం అందించాలని, షుగర్ పేషెంట్లను మానేటరింగ్ చేసి వారికి కావాల్సిన వైద్యం, మందులు అందించాలని అన్నారు.టి బి పరీక్షలకు సంబంధించి ప్రణాళికను ప్రకారం చేసుకోవాలని అన్నారు. రానున్న వేసవికాలం నేపథ్యంలో అన్ని సబ్ సెంటర్ పిహెచ్ సెంటర్ల లో ఓఆర్ఎస్ ప్యాకెట్ ,ద్రావణాలు అందుబాటులో ఉంచుకోవాలని ఉపాధి హామీ పనులను ఇతర రతర పనులకు వెళ్లి వారికి ఉదయం పూట వెళ్లాలని అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో, డిఎంహెచ్ ప్రమోద్ ,డిప్యూటీ డిఎంహెచ్వో , శ్రీనివాస్ ,ఆర్ ఎం ఓ ,డాక్టర్లు ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**జగిత్యాల టౌన్, మార్చి 7,(ప్రజాజ్యోతి)**

జగిత్యాల పట్టణంలో పి ఆర్ టి యూ ఎస్ మహిళల వారి ఆధ్వర్యంలో 7-3-2025 శుక్రవారం రోజున పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో వి జమున రాణి రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు అధ్యక్షతన ముందోస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరంలో పదవి విరమణ చెందుతున్న శశికళ స్కూల్ అసిస్టెంట్ సోషల్ జడ్పీహెచ్ఎస్ మోతే, జయప్రద స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ జడ్పీహెచ్ఎస్ మెట్పల్లి (బాయ్స్ ) వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి రాష్ట్ర ఉపాదక్షులు వసంత ,అనిత,చందన, రాష్ట్ర కార్యదర్శి అనూజా, జిల్లా అసోసియేట్ అద్యక్షులు ప్రశాంతి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీదేవి, మండల అధ్యక్షులు విద్య దేవి, కార్యదర్శి పద్మ, సునీత, సరోజన ,తరంగిణి, నాగరాణి, సుజాత ,శ్రీలత, రచన, రజనీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వుటూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు .

## భగిని నివేధిత ఆవాసం విద్యార్థులకు ఎడ్మాల లీనారెడ్డి పరుపుల వితరణ





**జగిత్యాల బ్యూరో మార్చి 07 ప్రజా జ్యోతి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని భగిని నివేదిత ఆవాస విద్యార్థులకు ప్రముఖ దంత వైద్య నిపుణురాలు ఎడమల లీనారెడ్డి , తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 12 వేల రూపాయల విలువగల పరుపులను శుక్రవారం ఆవాసంలో పంపిణీ చేశారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆవాస విద్యార్థులకు ప్రస్తుతానికి తాము సంయుక్త ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని భగినీ నివేదిత ఆవాసానికి వితరణ చేసామని రాబోయే రోజుల్లో విద్యార్థినిలకు మౌలిక అవసరాల కోసం మరింత సహాయం చేయనున్నట్లు వారు తెలిపారు కార్యక్రమానంతరం కేక్ కత్తిరించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సి. రేణుక రావు ,వి .గిరిజ అన్నపూర్ణ ,జి .నిర్మల గొల్లపల్లి. మాధవి లత పాల్గొన్నారు. తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు మాల్యాద్రి నవీన్ రెడ్డి,డా. లీనారెడ్డి లకు భగిని నివేధిత ఆవాసం నిర్వాహకులు దన్యావాదాలు తెలిపారు. ఆవాసం కేర్ టేకర్ రజిత విద్యార్థినీలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ, ఆర్ధిక సాయం

**చొప్పదండి ,మార్చి 7 ( ప్రజా జ్యోతి):**

మండలంలోని చిట్యాలపల్లి, భూపాలపట్నం గ్రామాలకు చెందిన కొండపర్తి అరుణ్ కుమార్, నాంపెల్లి అలేఖ్యలు రెండు రోజుల క్రితం కరీంనగర్ లో ఆత్మహత్య చేసుకోగా కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఇటీవల చొప్పదండిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాగంపేట వాసి వొడ్నాల రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయల ఆర్ధిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

